నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కామారెడ్డి

ఆదివారం 12 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 12, 2023

KAMAREDDY

పేజీలు : 8
PAGES




## ఆనంద రవళి.. దీపావళి

- జిల్లాలో సందడిగా మారిన మార్కెట్లు
- జోరందుకున్న పటాకుల విక్రయాలు
- బంతిపూలు, పేనీలకు భలేగిరాకీ
- నేడు దీపావళి

-మధ్యపేజీల్లో..

## కాంగ్రెస్‌కు ఓటేస్తే.. కష్టాలపాలవుతాం..



మధురతండాలో షిండేను ఆప్యాయంగా పలకరిస్తున్న వృద్ధులు

- నేను మీ నియోజకవర్గ బిడ్డను..
- ఆశీర్వదించి గెలిపించండి..
- జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే
- విజయం మీదేనంటూ మహిళల మంగళ హారతులు

3 లో..



# పేలని పటాకు..

- కామారెడ్డిలో కాంగ్రెస్‌కు పరాభవం
- తేలిపోయిన రేవంతం తొలి కార్యక్రమం
- తీవ్ర నిరాశలో రేవంత్ రెడ్డి, షబ్బీర్ అలీ
- పట్టించుకోని కామారెడ్డి నియోజకవర్గ జనం

మధ్య పేజీల్లో

**మాటలు** కోటలు దాటుతాయి.. చేతలు గడప కూడా దాటవన్నట్లు మారింది కాంగ్రెస్ పార్టీ తీరు. కామారెడ్డి నియోజకవర్గంలో సీఎం కేసీఆర్‌పై పోటీకి దిగిన పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి బీసీ డిక్లరేషన్ పేరిట నిర్వహించిన తొలిసభ జనంలేక వెలవెలబోయింది. మరోవైపు ఈ పరిణామంతో ఉన్న కాస్త క్యాడర్ సైతం అంతర్మథనంలో పడిపోయింది. కేసీఆర్‌ను ఢీకొడతానని బీరాలు పలికిన షబ్బీర్ తోక ముడిచి నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి వెళ్లిపోవడంతో క్యాడర్‌ను ముందుకు నడిపించే వారే కరువయ్యారు. శుక్రవారం నిర్వహించిన రేవంత్‌రెడ్డి సభే ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నది. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతో పాటు పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, ఇతర సీనియర్ నాయకులు ఎవ్వరినీ ఇక్కడి జనం పట్టించుకోలేదు. దీంతో బీఆర్ఎస్‌కు కనీస పోటీ కూడా లేదని తేటతెల్లం అయ్యింది. బీసీ డిక్లరేషన్ సభ అట్టర్ ఫ్లాప్ కావడంతో హస్తం క్యాడర్ పరేషాన్‌లో పడిపోయింది.

–నిజామాబాద్, నవంబర్ 11, (నమస్తే తెలంగాణ ప్రతినిధి)



కామారెడ్డిలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన బీసీ డిక్లరేషన్ సభలో జనం లేక ఖాళీగా కనిపిస్తున్న కుర్చీలు

-మధ్యపేజీల్లో..

## రోగుల పాలిట దైవం.. కేసీఆర్



నమస్తే ఇంటర్వ్యూ INTERVIEW

- రాష్ట్రంలో ప్రభుత్వ వైద్యరంగం అభివృద్ధి
- తెలంగాణలో మారిన ప్రజల జీవన శైలి
- బీఆర్ఎస్‌ను కాపాడుకోవడం ప్రజల బాధ్యత
- 'నమస్తే తెలంగాణ'తో హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ చైర్మన్ డాక్టర్ బద్దం మధుశేఖర్

**రాష్ట్రం ఏర్పడిన** తర్వాత వైద్యరంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు వచ్చాయని.. కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు ప్రజల చెంతకు చేరాయని హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ చైర్మన్ డాక్టర్ బద్దం మధుశేఖర్ అన్నారు. మానవీయ కోణంలో సీఎం కేసీఆర్ ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేశారని వివరించారు. ముఖ్యంగా వైద్యరంగానికి పెద్దపీట వేశారన్నారు. బస్తీ, పల్లె దవాఖానలతో పేద, మధ్యతరగతి ప్రజలకు వైద్యం మరింత చేరువైందన్నారు. ప్రభుత్వ దవాఖానల్లో అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ' నమస్తే తెలంగాణ' తో ప్రత్యేకంగా ముచ్చటించిన ఆయన.. కేసీఆర్ ప్రభుత్వం పదేండ్లలో వైద్య, వ్యవసాయ రంగం, ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలపై, బీఆర్ఎస్ మూడోసారి గెలవాల్సిన ఆవశ్యకత గురించి వివరించారు.

–ఆర్మూర్, నవంబర్ 11

## బీసీ డిక్లరేషన్ పెద్ద బూటకం

- బీసీలను కడుపులో పెట్టుకొని కాపాడుకున్న ఘనత బీఆర్ఎస్‌దే
- డిక్లరేషన్లకు కట్టుబడే సంస్కృతి కాంగ్రెస్‌కు లేదు
- ఉమ్మడి జిల్లాలో ఒక్క బీసీ నాయకుడికి టికెట్ ఇవ్వలేదు
- రేవంత్‌కు కామారెడ్డిలో డిపాజిట్ కూడా కష్టమే : ఎమ్మెల్యే జాజాల

8 లో..



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జాజాల సురేందర్